


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం 16 జూన్ 2025 పేజీలు 03

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


# ప్రైవేటు 'ఫీజు'లుం

- ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నారు - ఇష్టానుసారంగా పెంచుతున్న స్కూల్ యాజమాన్యాలు - నియంత్రణ కమిటీలు ఉత్తర్వులకే పరిమితం - మధ్యతరగతి కుటుంబాలకు భారమవుతున్న పిల్లల చదువులు - పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

2లో

## బాసరలో భక్తుల మృతి దురదృష్టకరం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :

బాసర గోదావరి నదిలో యాత్రికుల మృతి పై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో హైదరాబాద్‌కి చెందిన భక్తులు బాసర దేవస్థాన దర్శనానికి వచ్చి గోదావరిలో స్నానం చేస్తుండగా ఐదుగురు మృతి చెందడం దురదృష్టకరమని తెలిపారు. గతంలోనే నది సమీపంలో మెట్లు ఏర్పాటుచేసిన ప్రాంతం మినహా ఇతర ప్రాంతాల్లో స్నానాలు నిషేధించామని పేర్కొన్నారు. భద్రతా పరంగా ఈ నిబంధనలను మరింత కఠినంగా అమలు చేస్తామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే బైంసా ఆర్డీవోతో మాట్లాడినట్లు తెలిపారు. ఘటనపై సమీక్షించి, సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. భక్తుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

- ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల అడుగులు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు
- విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత



మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని మందమర్రి మండలం సండ్రన్‌పల్లి గ్రామంలోని కె.ఆర్.గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. (మిగితా..3లో )

## అలంకార ప్రాయం !

**- ఖర్జీ భీంపూర్, అక్కలపల్లి క్రీడా ప్రాంగణం తీరు**

**భీమిని, జూన్ 15, మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ప్రజలకోసం ఓ ఫథకాన్ని ప్రవేశ పెడితే దాన్ని సక్రమంగా అమలు చేసేది సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాపాడు కొనేది ప్రజలు,సక్రమంగా లేకపోతే ప్రజలకు నిదీసే చైతన్యం ఉంటే ప్రభుత్య లక్షంనెరవేరుతుంది.లక్షలు వెచ్చించే నిధులు సక్రమంగా ఉపయోగ పడుతాయి. లేదంటే అంతే సంగతి.మండలంలోని ఖర్జీ భీంపుర్, అక్కలపల్లి గ్రామాల క్రీడా ప్రాంగణము అలంకారముగా మారింది. తెలంగాణ క్రీడా ప్రాంగణం, అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్నిగ్రామాలలో క్రీడా మైదానాల ఏర్పాటుకోసం అప్పటి ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమం. గ్రామాల్లో అందుబాటులో ఉన్న స్థలాలను ఎంపిక





చేసి, ఉపాధి హామీ నిధులతో ఈ తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేశాసి నట్లు సమాచారం,ఇందులో అన్ని వయసుల వారికి ఉపయోగపడేలా అన్ని రకాల క్రీడా సామగ్రిని అందుబాటులో ఉంచడంతోపాటు, ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్లు, పిల్లల ఆట వస్తువులు, బెంచీలు వంటివి ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో"తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం" ఏర్పాటుచేయాలని ,నిర్ణయించబడింది. భవిష్యత్తు తరాలు శారీరక ధారుద్యం,మానసిక ఉల్లాసంతో ఎదిగేందుకు తోడ్పడేందుకు ఈ క్రీడా ,ప్రాంగణాలు ఉపయోగపడతాయని, అప్పటి ప్రభుత్వం భావించింది,కబడ్డీ, వాలీబాల్, లాంగ్ జంప్ పిట్తోపాటు వ్యాయామం కోసం సింగిల్, డబుల్ బార్లను ఏర్పాటుచేశారు. ఇవి ఇక్కడ అలకార ప్రాయం కావటంతో ప్రజల నుంచి పలు విధాలుగా ఆరో పనలు వెలు పడుతున్నాయి.







# ప్రైవేటు 'ఫీజు'లుం

**- ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నారు.- ఇష్టానుసారంగా పెంచుతున్న స్కూల్ యాజమాన్యాలు - నియంత్రణ కమిటీలు ఉత్తర్వులకే పరిమితం - మధ్యతరగతి కుటుంబాలకు భారమవుతున్న పిల్లల చదువులు - పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

**లక్షెట్టిపేట, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:** మండలంలో 18 గ్రామాలు ఉన్నాయి. అందులో ప్రాథమిక పాఠశాలలు 36 , ప్రాథమికోన్నత పాఠశాలలు 5, ఉన్నత పాఠశాలలు 9 ఉండగా మండలంలో సుమారు 11 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఫీజులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నారు. ఈటెక్నో, కాన్సెప్ట్, టాలెంట్ వంటి పేర్లతో పాఠశాలలు నెలకొల్పి విద్యా వ్యాపారానికి తెర తీస్తున్నారు. ఫీజుల నియంత్రణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ కిమ్మనడం లేదు. ఇప్పటికే పెరిగిన ధరలతో సతమవుతున్న మధ్యతరగతి కుటుంబాలు పిల్లల ఫీజులు కట్టలేక అవస్థలు పడుతున్నారు. ఫీజుల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారు గానీ విద్యలో నాణ్యత మాత్రం చూపడం లేదు. విద్య పేరుతో అనేక రకాలుగా దోపిడీ జరుగుతుంది. ప్రభుత్వాల పట్టింపులేని తనం, ప్రైవేట్ యాజమాన్యాల ఇష్టానుసారం వెరసి ఫీజులు కట్టాలంటే విద్యార్థుల తల్లిదండ్రులకు తడిసి మోపెడవుతుంది. ప్రభుత్వాల ఉదాసీనత కారణంగా ప్రతి ఏటా ప్రైవేట్ పాఠశాలలు 20 శాతం మించి ఫీజులను పెంచుతున్నారు.

విద్యార్థి పాఠశాలలో చేరేముందు అడ్మిషన్ ఫీజు పేరుతో, కల్చరల్ యాక్టివిటీస్ , విహార యాత్రలు, ఫేర్వెల్, ఫ్రెషర్స్ ప్రోగ్రామ్స్ అంటూ డబ్బులు చెల్లించాలని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను నిలువు దోపిడి చేస్తున్నాయి. ప్రైవేటు పాఠశాల పేర్లతో ముద్రించిన పుస్తకాలు మాత్రమే కొనాలని అవి కూడా అధిక ధరలకు అమ్ముతు విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు.

### ఇష్టారీతిగా వసూలు..

ఒక్కో పాఠశాలలో ఒక్కో తరహా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఒకరు కాన్సెప్ట్, టాలెంట్, ఈటెక్నో అనే పేర్లతో,ఇంకొకరు ప్రత్యేక సదుపాయాలు, స్పెషల్ క్లాసులు,కంప్యూటర్ శిక్షణ అంటూ వేల రూపాయలను దండుకుంటున్నారు. లక్షెట్టిపేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో ఒక విద్యార్థి ఎల్ కేజీ చదవాలంటే రూ,20 వేల పైనే ఫీజు చెల్లించాల్సి వస్తుంది. సంవత్సరానికి ఎల్ కేజీ విద్యార్థికి రూ 30,000 పాఠశాల ఫీజు రూపంలో చెల్లించాల్సి వస్తుంది. పుస్తకాలకు మరో రూ,4,000 లు, మూడు జతల యూనిఫామ్స్ కు రూ,3000 లు, రెండు జతల బూట్లకు రూ,1000 లు,టై, బెల్ట్, బ్యాడ్జీ కలిపి రూ,500 లు, స్పోర్ట్స్ డ్రెస్ రూ,500లు, నోట్ పుస్తకాలు, పెన్నులు,జామెట్రీ బాక్స్ కలిపి రూ,1000లు, ఐఐటీ కోసం స్పెషల్ ఫీజు మరో రూ 5,000లు మొత్తం సుమారు 45 వేల కు ప్రైవేటు యాజమాన్యాలు ఎల్ కేజీ అడ్మిషన్ ను ఇస్తున్నారు. ఇక 1 నుండి 10వ తరగతి వరకు అంటే దిమ్మ తిరగాల్సిందే.. ఈ రకమైన ధరలు బాహాటంగానే చెప్పి ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకుంటున్న దాఖలాలు పెద్దగా కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి.అయితే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రతీ ఏడాది ఫీజులు పెంచడానికి తల్లిదండ్రుల ఆలోచనలే కారణమంటూ విమర్శలు వస్తున్నాయి. చదువు ప్రాముఖ్యత పెరగటం, 'మా కష్టం మా పిల్లలకు వద్దు' అని తల్లిదండ్రులు ఆలోచించటం, ప్రైవేట్‌లో చదివితే పోటీపరీక్షల్లో నెగ్గుకొస్తారనే నమ్మకం మూలంగా చాలామంది తల్లిదండ్రులు 1 నుంచి 10 వరకు చదివే తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించేందుకు ఇష్టపడుతున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని ఆరుగాలం కష్టపడి పనిచేసిన డబ్బంతా పిల్లల ఫీజుల కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్కూళ్లల్లో ఫీజుకు తగ్గ వసతులు ఉన్నాయా? అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారా? లేరా? అనే విషయాలపై అసలు దృష్టి సారించడం లేదు.

### కమిటీలు ఎక్కడ ?

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కోసం వేసిన కమిటీలు ఏమయ్యాయో తెలియదు. ప్రతీ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు, యాజమాన్యంతో కలిపి ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి. ఇవి ఎక్కడా ఏర్పాటు అయిన దాఖలాలు లేవు. వాస్తవానికి ఈ కమిటీ సమావేశమై ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ మేరకు 2010లో రాష్ట్ర ప్రభుత్వం 91, 92, 93 ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇవి కేవలం ఉత్తర్వులకు మాత్రమే పరిమితమైంది. వాస్తవానికి విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల్లో 50 శాతం ఉపాధ్యాయుల వేతనాల కోసం ఖర్చు చేయాలి. ఇది కూడా ఎక్కడా అమలు కావడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఫీజుల కట్టడికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఫీజుల భారం మరింత పెరిగే అవకాశం ఉంది.

### ఉప సంఘం సిఫారసులను దిక్కులేదు

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలనే ఉద్దేశంతో 2022 జనవరిలో అప్పటి మంత్రి మండలి సమావేశమైంది. ఈ సమావేశంలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం చేయాలని మంత్రి మండలి నిర్ణయించి, 11 మంది మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘంను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం అప్పట్లో పలు సిఫార్సులు చేసినప్పటికీ నేటికి అవి కార్యరూపం దాల్చలేదు.

### అర్హతలు లేకున్నా..

ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్, డిగ్రీ చదివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించుకుంటున్నారు. ఇది బయటకు తెలియకుండా ఒకరిద్దరు అర్హత కలిగిన ఉపాధ్యాయులను, ఓ కేరళ టీచర్‌ను నియమించుకొని వారిచే బోధన చేయిస్తున్నామని హంగామా చేస్తున్నారు. అడ్మిషన్లు పూర్తయ్యాక పిల్లలకు ఎవరు బోధిస్తున్నారన్న విషయాన్ని తల్లిదండ్రులు కూడా పట్టించుకోవడం లేదు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఎస్సీ, బీఈడీ చేయడంతో పాటు డీఎస్సీలో ఎంపికైన వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమిస్తారు. ఈ విషయం తెలిసి కూడా సర్కార్ బడులకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు ఇష్టపడటం లేదు. దీనిని అదునుగా చేసుకుని ప్రైవేట్ విద్యా సంస్థలు ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నాయి.

### పాఠశాలలో కనిపించని కనీస ప్రమాణాలు.

పాఠశాల ఏర్పాటు చేయాలంటే విద్యాశాఖ అనుమతి తప్పనిసరి. ఏ పేరుతో అనుమతి తీసుకుంటారో దానినే బోర్డు, కరపత్రాలపై ముద్రించాలి. టెక్నో, ఈ టెక్నో, ప్రైమ్ వంటి పేర్లు జోడించి ప్రచారం చేయడంతోపాటు బోర్డులపై ఏర్పాటు చేస్తున్నారు. గాలి, వెలుతురు వచ్చేలా విశాలమైన తరగతి గదులు, పిల్లలు కూర్చోనేందుకు వీలుగా బెంచీలు, క్రీడల కోసం మైదానాలు, అగ్నిమాపక శాఖ అనుమతి, అగ్నిమాపక పరికరాలు, తదితర సౌకర్యాలు కల్పించాలి. కొన్ని విద్యాలయాలు కనీస ప్రమాణాలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ఇరుకైన గదులు, దుకాణ, ఇళ్ల సముదాయాలు వంటి వాటిలో తరగతులు నిర్వహిస్తున్నారు. మైదానాలు వేరే చోట లీజుకు తీసుకున్నట్లు చూపిస్తున్నారు. రోజువారీ ఆటలకు పిల్లలు దూరమవుతున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

### మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం.

**- కె.శైలజ, మండల విద్యాధికారి, లక్షెట్టిపేట.**




మండలంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసి ఫీజుల నియంత్రణ గురించి మాట్లాడుతాం. పాఠశాలలను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు లోబడే ఫీజులు వసూలు చేయాలి. ఫీజులు ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

### నియంత్రణ కమిటీ వేయాలి.

**- దుంపల రంజిత్ కుమార్, సీఐటీయు జిల్లా కార్యదర్శి, మంచిర్యాల.**



ఇదివరకు ఫీజుల నియంత్రణ కోసం సీఐటీయు ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు, ధర్నాలు చేశాం. ఆ సమయంలో కమిటీలు వేసేందుకు అధికారులు హామీ ఇచ్చి మరిచిపోయారు. మండలంలో ప్రైవేటు పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజుల నియంత్రణ కోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీలను వేయాలి. అందులో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలకు స్థానం కల్పించాలి. ప్రభుత్వం నిర్ణయించిన దాని ప్రకారం ఫీజు వసూలు చేయాలి. అంతే కాకుండా బెల్టు, టై, పుస్తకాలు, డ్రెస్సులు పాఠశాలల్లోనే కొనాలనే నిబంధనలు లేకుండా చర్యలు తీసుకోవాలి. ఈ టెక్నో, కాన్సెప్ట్, టాలెంట్ వంటివి స్కూళ్లకు పెట్టుకోకుండా రద్దు చేయాలి.

---

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**శ్రీరాంపూర్ జూన్ 15 సూర్య మేజర్ న్యూస్:** జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరి బోర్డ్ చైర్మన్ ఆదేశాలతో శ్రీరాంపూర్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్యక్షతన, ముఖ్య అతిథిగా కాంపెల్లి సమ్మయ్య ు బెల్లంపల్లి రీజన్ ఇంచార్జ్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ు హాజరై బర్త్‌డే కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ కార్మికుల ఆశాజ్యోతి బట్టి విక్రమార్క వారి జన్మదిన వేడుకలను ఘనంగా జరపడం ద్వారా, మన వారితో మానసికంగా, రాజకీయంగా అండగా ఉన్నామన్న విశ్వాసాన్ని ఈ వేడుకలద్వారా చాటుకున్నామన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులతో ప్రజలకు, కార్మికులకు మరింతగా సేవలందించాలని మన అందరం ఆకాంక్షిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు - సిహెచ్ భీమ్ రావు, కలవేని శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, లేగల శ్రీనివాస్, చాట్ల అశోక్, రామ్ శెట్టి నరేందర్, చీటీ చంద్రమోహన్, మహేష్, మెండ వెంకటి, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.




## పద్మశాలి పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్

**మందమర్రి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్.** పద్మశాలి సంఘం మందమర్రి మార్కెట్ ఏరియా అధ్యక్షుడి ఎన్నిక కొరకు జరిగిన త్రిముఖ పోటీలో పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ 148 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. పట్టణంలోని మార్కెట్ ఏరియా పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం ఆ సంఘ భవనంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ చిట్టీలు, పోలింగ్ బూతులు, ఎన్నికల ఏజెంట్లతో పాటు, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలను నిర్వహించారు.సంఘం నూతన అధ్యక్షుడి కొరకు పోలింగ్ నిర్వహించగా 470 మంది సభ్యులకు గాను 392 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బరిలో ముగ్గురు నిలువగా బత్తుల శ్రీనివాస్ కు 262 ఓట్లు రాగా, బత్తుల సతీష్ కు 114,నాగేందర్‌కు 11 ఓట్లు పోలవ్వగా,చెల్లనివి 10 ఓట్లుగా తేల్చారు.ఓటర్లను ఆకర్షించేందుకు అనేక హామీలు,స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని తెలియజేస్తూ అభ్యర్థులు తమ ప్రణాళికలను ప్రజల ముందు ఉంచారు.148 ఓట్ల తేడాతో పట్టణ అధ్యక్షుడిగా విజయం సాధించిన బత్తుల శ్రీనివాస్‌కు, ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిరుపతిలకు ఎన్నికల నిర్వహణ,అడహాక్ కమిటీ సభ్యులు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.ఎన్నికలకు పరిశీలకులుగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సుదర్శన్,రాష్ట్ర నాయకులు బాపు, రామకృష్ణాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ అడహాక్ కమిటీ సభ్యులు శరాజశేఖర్, పుట్ట సదానందం, సుధాకర్, గోన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా నిరుద్యోగ కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కాగజ్నగర్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాలలో నిరుద్యోగ కళాకారుల సంఘం నూతన కమిటీనీ ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ వ్యవస్థాపక అధ్యక్షులు అన్వోజు వెంకన్న ,రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నగరిగంటి కిరణ్ ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి దొంగ్రి సంతోష్ పిలుపు మేరకు కొమరం భీం జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా మేడి కార్తీక్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శిగా, రంటెంకి ప్రభాకర్, కోశాధికారి దుర్గం సమ్మక్క ప్రచార కార్యదర్శి దుర్గం రాకేశ్,కార్యదర్శి కొమురం పవన్ మహారుషి,కార్యదర్శి ఇసుక, కార్యదర్శి సాధ్య ని నియమించడం జరిగిందని అన్వోజు వెంకన్న తెలిపారు.






# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం కృషి

**- ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల అడుగులు - అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు - విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత - రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మొదటి పేజీ తరువాయి..





సొంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఉచితంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో 15 వేల ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ది పొందే లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు గజములలోపు ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో 5 లక్షల రూపాయల పరిమితి ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం 50 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంతో పాటు విద్యార్థుల కొరకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయరంగ అభివృద్ధిలో భాగంగా గతంతో పోలిస్తే 70 శాతం అధికంగా పంట ఉత్పత్తి జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రత్యేక ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం వినియోగదారులకు అందించడం జరుగుతుందని, ఇసుక అక్రమ రవాణా నిరోధించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రజా సంక్షేమంలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి, పథకాల అమలులో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను అర్హత గల నిరుపేద లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తలపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల నుండి 2 వేల 500 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, విద్యుత్, ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలలో చదివేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలు అభివృద్ధిలో భాగంగా 2 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి ఎస్ టి. పి. పి., సి. ఎస్. ఆర్. క్రింద 6.1 కోట్ల రూపాయలు, అమ్మ పాఠశాల కొరకు 10 కోట్ల రూపాయలతో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేయడంలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెన్నూర్ లో బస్తీ దవాఖానా లతో పాటు ఆరోగ్య ఉప కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైజింగ్ తెలంగాణ 2047 కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వర్క్ ఫోర్స్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలతో పాటు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేసి



అధునాతన వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అర్హత గల అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 419 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. రైతు భీమా పథకం క్రింద 6 మంది లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద ను ఆదివారం జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.



# రెడ్ల రాష్ట్ర స్థాయి విస్తృతసమావేశం

**ఆదిలాబాద్ ,జూన్ 15,సూర్య మేజర్ న్యూస్**



హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి దగ్గర ఈ నెల జూన్17 మంగళవారం ఉదయం 11 గంటలకు జరిపే రెడ్ల రాష్ట్ర స్థాయి సమావేశానికి రెడ్డి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి క్యాతం శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ కు 2000 కోట్ల ప్రత్యేక నిధులను విడుదల చేయాలని రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేయాలి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కు అనుకూలంగా అర్హులైన టెట్ అర్హత మార్కులను తగ్గించాలి ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి 50 సంవత్సరాలు దాటిన రైతుకు నెలకు 5000 పెన్షన్ వేయాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద రైతులకు శాపంగా మారిన జి.ఓ. నంబర్ 49.ను వెంటనే రద్దు చేయాలి : ఎమ్మెల్యే డా,పాల్వాయి.

**కాగజ్నగర్ జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:**

కుమురంభీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవోను (జీవో నం.49) రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి - సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం కుమురం భీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవో (జీవో నం.49)ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించడంపై సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పత్రికా విలేకరుల సమావేశంలో స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఏక పక్షంగా, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.49 ను తీసుకువచ్చి కుమురం భీం జిల్లాలోని రైతులకు, గిరిజనులకు, గిరిజనేతరులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు.ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 4 లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి, ప్రజలు తిరగలేని పరిస్థితి దాపురిస్తుందని తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్ మరియు ఆర్%డ% బి రోడ్లకు కనీసం మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంకా కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదని విమర్శించారు.గ్రామాల్లో సీసీ రోడ్లు వేయలేని పరిస్థితి వచ్చిందని, తాగునీటికి బోరింగ్లు వేయనీయకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇక టైగర్ కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అధికారులు పెట్రేగి పోయి ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడటం జరుగుతుందని అన్నారు.జీవో నంబర్ 49పై ఆదివాసీ సంఘాలు ఆందోళన చేస్తుంటే, కనీసం మాట మాత్రం కూడా గిరిజన ఇంచార్జి మంత్రి అయిన సీతక్క మాట మాత్రం స్పందించక పోవడం అన్యాయమన్నారు. ఇక్కడి ప్రజలకు సమాధానం చెప్పలేక మంత్రి ఆదిలాబాద్ విద్యార్థి పదవి నుండి తప్పుకొని నిజామాబాద్ పారిపోయారని ఎద్దేవా చేశారు. ఇంత జరుగుతున్నా జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు స్పందించకపోవడం వారి డొల్లతనాన్ని తేట తెల్లం చేస్తుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.రేపటి నుండి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ముందు జీవో నం.49 ప్రతులను దహనం చేసి తహసీల్దార్ లకు జీవో 49ను రద్దు చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జీవో నంబర్ 49 (కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వు)కు వ్యతిరేకంగా జిల్లాలో గిరిజన సంఘాలు , అఖిల పక్షాలు జేఏసిగా ఏర్పడి జీవో నం. 49ను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకునే వరకు పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పిలుపునిచ్చారు. దశలవారీగా ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచైనా ఈ జీవోను విరమింప చేస్తామని తెలిపారు.అనంతరం జీవో నంబర్ 49 ప్రతులను భాజపా నాయకుల తో కలిసి దహనం చేసి కాంగ్రెస్ డౌన్ డౌన్ , జీవో 49ను రద్దు చేయాలని అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ ఎంపిటిసి గణపతి, తిరుపతి, గజ్జల లక్ష్మణ్, తిరుపతి గౌడ్, మహేష్, చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

